కథానిక

పడిపోయిన కోపులు

శ్రీ వి. కృష్ణంరాజు

"ప్రాయ్యో రాజేశ్వరా! అప్పా!" అంటూ వచ్చింపిన్నమ్మ. "అయ్యో! అయ్యో! ముట్టిముండా చెదరూళాలా? మంచంకోడు కాలా గెక్కిపోయిందో, బంగారం!" అని అమ్మ దుఃఖపుతూంది.

"అదేం పోయే కాలమొగాని మా దక్షిణపింటి వసారాలో కాపెడ్ పెట్టడం పుస్తకాలూ మంటగలిసిపోయినాయే" అంది వచ్చిన పని మరచిపోయి పిన్ని.

"జాము పొద్దెక్కింది ఇంకా పడకే నట్రా! లే! పదేసినుంచం టూపుమీద తట్టెడు చెదరాలింది. దులుపుకోరాదూ జాజూ చూస్తున్నవాయెను అవుపిం చదూ?" అంది అమ్మ. బద్ధకంగా వుంది. కళ్ళుచిమ్మకుండా పడక్షపు పత్తిగిలి గుప్పటి మీదకు లాగాను.

"ఎవడమంచిలోం చెబుతున్నాను. అడేవిలోగాని ఇలాటి పిల్లడిని ఎక్కడా చూడమే! ఎదిగిన పిల్లలున్నారంటే ఇల్లన్నీ, వాకిలని పడిపోస్తారు: అదిగో ఆ నారాయణ చూడు; వీడితోటి వాడేనా? ఇంటిలపాటిని ఎలాపోషించు కొస్తున్నాడో? ఇల్లంతా నున్నగా గచ్చులు చేయించాడు. నీడ లవుపిస్తు న్నాయి. బస్తాలోట్ ధాన్యం తెచ్చి యిల్లు నింపుతున్నాడు. నూనమ్మ అమ్మ అవన్నీ జాగ్రత్త చేస్తుందా? ... నా ఖర్మ యింతే! చీలికదై పోయి పోయ్యం కాయుతున్న బొంత ఆరెసి కట్టుగోవాలి; ఆ మడి గుడ్డ యిప్పుడు జానకలవా? అప్పుడయితే రెండోందలయింది. శక్తిపూజ చెయ్య డానికని కొనుక్కున్నాను.

అయినా ఏం ప్రతికులమ్మా! గుంటడెదిగిన తరువాతయినా సుఖం లేకపోతే?" అని అమ్మ ఏడుపు పెట్టింది;

"పోనిద్దప్పా పట్నం వెళుతున్నాను కదటే! ఏదో వాడే చేస్తాడూ వాడిల్లు వాడుకక్కర్లేదూ?" అంది పిన్ని వన్న వెనక వేసుకొస్తూను.

"లే, కంగాళీ! ఎన్నన్నాళ్లిగ్గా! ఎగ్గా! పుస్తకం ముఖాని కడ్డుపెట్టు మని పడుకోవడం, మంచం మీదనుండి తోవాడంటే పట్నంపోయి ఏ పదిగంటల రాత్రికో యిల్లు చేరుకోవడం పదిగంటల వరకూ పడుకోవడం" అంది అమ్మ.

"చదువుకోనిద్దూ! ఏం పుట్టె ముంగి పోయింది? నిన్నటికి నిన్నను మానా కొచ్చి ఎలా చెడతాం అంటే కంటె తీసినట్టు: ఎక్కడికి వెళ్ళి ఏం వెలగ బెట్టాలో! మళ్ళీ యివ్వాళే చేతిలో చిల్లిగవ్వలేదు. ఏంజేశారండీ? అంటే పులకు; పలకు; అందరికంటే గామం మెయ్యి!" అంది పిన్ని తన గొడవ చెబుతూ.

"ఇటొస్తె అటు లేదు; ముందామలి! పొయ్యిమీద పాలు పెట్టి వచ్చాను. ఆ కాసిన్ని యిగిపోయి పుంటాయి యీ పాటికి" అని అమ్మ పడగెత్తింది.

పిన్నమ్మకూడా అమ్మతో పుపక్రమించింది.

లేచి వమ్మ నులపుకుంటూమూశాను ఎదురుగుండా గోడమీద పెద్ద నిలువుటద్దం ముఖం లేవగానే చూసుకోవడం అలవాటు. యివ్వాళే అద్దంలో ముఖం మసకమసగ్గాకనిపిస్తూంది. లేచితుడ్డా మని వెళ్ళాను. కళ్ళాయి మచ్చలు నుచ్చ లుగా పూడిపోయింది. ఎదురుగుండా పూతరేకుల కుంచేటి? లేవగానే బోడికుండ దర్శనం. అమ్మకు చురీనూ ఎక్కడలేనివి తెచ్చి యిక్కడే దిగ్గి రెస్తుంది; ఆ కళ్ళ బీరువా సొరుగు వుంచేది; తీసి గోడను పెట్టింది. అక్కడి పక్కడ చెప్పులు రాలిపోతున్నాయి. మీద పెంకులు జారడం ఆ కిరణాలు వెలుగు గొట్టాం అయి దీనిమీద పడ్డం; యీ మెరుపూ అంతా చిత్రమే!

యీ కేబిలు ఆ మేడిపిట్టగారూ వుండేది. చదువుకోవడం అక్కడికి తెచ్చిపెడితే గదికి అందం లేదు కదా; దరిద్రాన్ని దండోరాలేసి చాటుతూంది.

యీ కప్పు లరగేయించి పెట్టేస్తు దాటుతుందట. పొట్లపాడులా వుంది. పనుచులళాల పడిపోయింది. జాన్నిండా పశువులకుంచ వుండేదట. వాటి పాలు పెద్ద యిత్తడి గోలెం నిండేదట.

అమ్మ నన్ను పాలు తియ్యమంది. మా యింట యిప్పుడూ పాడివుంది. పాలుగు కాళ్ళవిూద నిలబడిన ఒక ఆవుంది. చేపురానిశాలను గూర్చు తోడుపుపోయేలాగ పిండగా పిండగా పావుశేరు బొట్లు రాలడం బ్రహ్మాండం అయింది!

"కాఫీకే చాలవు" అని అమ్మ విసుక్కుంది.

ఆ దూడలూ, గోవులూ, శాల, పాడీ సమృద్ధిగా లేక పోయి నా సంసారం వీధిన పడకుండా ఒక కొమ్ము కొస్తూంది. జాకిపోయి వచ్చానికి చిటికి పోయి గాడిద అస్థిపంజరంలాగున్న గోవాలు, వాసాలూ, కిమ్మలూ ఒక్క కిటికీ పీక్కుంటూంటే వాగదేసి రోజులు వంటకి చెయుకవుతుంది!

నారాయణ వాకంటే వయం; వాడికేం బంగారం పిచ్చా. లాగిలవాద బియ్యం తెస్తున్నాడు. పేదా సాదా గింజల్లేక చస్తున్నారు. ఎంతన్నా కొనక తప్పదు. ధరక్కిపోయిందంటే అంతే; ధరక్కిపోయింది! పండించడం, తినడం, ఎప్పుడో మరిచి పోయారు. పెద్దచెరువు గండి కొట్టినట్టు! ఎప్పుడు? నేను పుట్టక మునుపు యిప్పుడూ అలాగేవుంది. వున్నకాడికి ముగ్గురో నలుగురో పండించుకుంటున్నారు. తక్కిన గ్రామం అంతా పట్నంలో ఖాళీ నాలీసు! గడ్డిమోపులు, పుల్ల ముక్కలు పట్నం పట్టుకుపోవడము; వాలుగు డబ్బుల కమ్ముకొని ఆ డబ్బుల్తో నారాయణ పోషిస్తున్నాడు. నూకలు పట్టుకు పోయి వుడక బెట్టుకుని సద్దుకు తినడం! ఊళ్లో వాళ్ళ స్థితి అంతేకు దిగజారిం ది. వాళ్లను 'ఆదు'కొనేదెవరు?

అమ్మ బాధపడుతూంది. ఏం చేస్తుంది? ఎంతకని యీదుకొస్తుంది? బ్రతుకే దిగజారింది. దొడ్లో బెండ కాయలు రాత్రి ఎవరో పడి కోసుకు పోయారట; ఉదయమే అమ్మ లేక లేస్తుంది; మగాడిని నేను పట్టించు కున్నాను కానని; అమ్ముకుంటే రూపాయ రావలసినవట, రూపాయంటె మాటలా! అయినా వెధవ బెండకాయలకని ఎవడితో తగవు తెచ్చు కుంటానూ? పోతేపోయె! ఊళ్లో జనా నికీ కూడా కొనుక్కోవలసినదేనని తెక్కడిదీ!

సాటిల్లో పెద్దమ్మ అంతా అస్తమానూ పేలాలు; పప్పుతో అగమ్మ కాపల్లాగ ఆ చెట్టూ పట్టా తిరగడం. ఆ సలు పుస్తకాలు చదవడం అంటే వాళ్ళకు విషం; మహాపాపం చేద్దామంటే మనిషే లేదు!

యివాళే మరీ బద్ధకంగా వుంది. పట్నంలో ఏదో పొకటి తేల్చేద్దా మన్నాడు శంకరం. అమ్మకెలాగయినా పంచ కొనాలి; నన్నొట్టి అప్రయోజ కుడి క్రింద జమ కట్టేసింది;

పిన్ని మంచిదే. వొట్టి అమాయకు రాలు; ఆయనగారిని ఎగుంటే ఎందు కివ్వాలి? కంటెట, కంటె! యెంత లేదన్నా పాలుగొంపలుంటుంది. జూదం మాడ్తో, కోడిపందెంలో ఓడిపోయి వుండాలి. లేకపోతే ఒక్క బిగిసేమయి పోయింది? పీ ళ్ళు గొబ్రిపోతులకూ కోళ్ళకూ పలిగించితే సేకదూ, ఇంటికి తీసుకొచ్చింది. లేదు పొమ్మంటే పూరు కుంటారా? మీం మెలిపెట్టి పొగు మను ఒలకపోసి లాక్కుంటారు; డబ్బు లేక చస్తున్నా మంచిబుద్ధులు పుట్టవు.

అమ్మకు నారాయణ జపం బాగా పట్టింది. మాట్లాడితే నారాయణ వెన కేసుకొస్తుంది. బీదవాళ్ళ వ్యాయం చేసే ళ్ళ డబ్బు మాటకడుతున్నాడు. అమ్మకి పట్టింది పిచ్చి, వాడికీ నాకూ బహా? ఛీ! వెధవడబ్బు లేకపోతే పోయె! అరుచుకుని అరుచుకుని ఆదే పూరుకుంటుంది. నా రాయణ చేసే వ్యాపారం చెయ్యడం నా తరం కాదు. పరువు మర్యాదా న్యాయం కరుణా విడిచిపెట్టినవాడు చెయ్యదగ్గ వ్యాపారం.

శంకరం యింకా రాలేదు: ఏదో కకట తప్పకుండా యివ్వాళే కుదుర్చు తుంది. జీతం తెచ్చి అమ్మకు సంతోష పెట్టాలి. స్నానంచేసి రడీ అవుతూను. రాగానే యిద్దరంకలసి పట్నంపోవచ్చు.

* * *

రాత్రి తొమ్మిది దాటింది శంకరం యిప్పుడే వస్తానని నా పనిమీద వెళ్ళాడు. యిక్కడే వుండమన్నాడు. శంకరం రాలేదని ప్రమాదమేమో ఊళ్లేగింపుమాలిం వచ్చింది. శంకరాన్ని పట్టుకుని నేను పట్నం ఉద్యోగాని కొచ్చినట్టులేదు. ఊళ్లేగింపు చూడ్డానికి లేచినట్టుంది. ఆ వూళ్లేగింపు తీసుకుం టూంటే లేదు. దాని వెంట బడ్డ జనానికి మెయి సీగోళ్లు పెడల్వ చాలడం లేదు. లెక్కచేయన్ని పులి వేషాలతోపాటు చిత్ర విచిత్రమైన అనేక వేషాలు.

ఎక్కడో కొండమీద ప్రజల్ని మోసం చేస్తూ కూర్చున్న సాధువు గారికి పంచుకు, ఊరేగింపూను. ఆ దప్పుల మ్రోతకి గూలు బద్దలయ్యే ట్టుంది. వేషాల్లో ఒక వేషం కాళికా వేషం. చుక్ చుక్ మని మువ్వలు కిట్టుకు కాళికా వేషధారుడు సారాయి నాట్యం చేస్తున్నాడు. అమ్మ ఉపాసన చేస్తుంటుంది రాజ రాజేశ్వరిని. ఆ శక్తి స్వరూపిణిని దప్పుల మధ్య యీ విధంగా రోడ్డెక్కించి అపహాస్యం చేస్తున్నారు. అమ్మ ఉపాసనతో జాకు ఉందా కనుగు తుందా?

నా కాకలేస్తుంది శంకరం యిక దొరకడు. యివన్నీ అమ్మకేం తెలు స్తాయి. "చెట్టంతి కొడుకు కూయావు యింట్లో తెచ్చిపోశావు కాదు" అంటుంది.

* * *

"బాగా పొట్టెక్కిందా; యిదేం పడకమ్మా. పొద్దు పొడవనమును పే లేచి వ్యాపకాలు చూచుకోవాలిగాని" అని అమ్మ ప్రారంభించింది.

లేచి గుమ్మంమీద బైఠాయించాను అమ్మ పూజచేసుకొని ఆ పట్టుపంచె తోనే పొయ్యిమీదనుండి దింపి కాఫీ కలిపిచ్చింది.

అమ్మతో నాకీ ఉద్యోగం మా దొరకలేదని ఎలా చెప్పనూ? అమ్మ దగ్గర రూపాయిలచెట్టేమీలేదు. బొత్తి గా జీతాలతో అణాలేదు. అమ్మకు కాణీ అడగాలంటే ప్రాణం చివుక్కుమని పోతుంది.

"ఈ యింట్లో ఎలా కలగబెట్టనూ? తాడులేని బొంగరం అయిందీట్లో" అంది అమ్మ.

"మన యింటికేవిటమ్మా! బంగా రంలావుంది" అన్నాను వ్యంగ్యంగా కాఫీగ్లాసు దిగవంచుతూ.

"ఛీ నోర్మూయ! అక్కడి దక్కడ దిగజారిపోతుంటే" అందివిసుక్కుంటూ.

"పడిపోతే పోనిద్దూ. కొత్తిల్లు కట్టించుకుందాం."

"పోనిద్దూ! కొత్తిల్లుకట్టిస్తావా? అసలు దానికి వెళ్ళినాడు ... అంది అంచులు వంగిపోయి. రాగిగిండ ఎసరుపోసి పొయ్యిమీద పెట్టుతూ.

"యీ ఇల్లు బాగుచెయ్యాలన్నా అంతే అవుతుందమ్మా"

"అయితే అయిందిమానుకుంటాను! పెద్దలు కట్టించిన యీ యిల్లొక్కటే మిగిలింది."

"వాళ్ళు మనకోసం కట్టించారా? వాళ్లుండడానికని కట్టించుకున్నారు గాని" అన్నాను.

"నాతో అట్టే వాగకు! మంచి దాన్ని కాదు; చదవగాచదవగా కాకర కాయ కీకరకాయ అయిందట! నేను తాపీవాళ్ళను కనుక్కున్నాను; అరు వందల్తో పూర్తవుద్దన్నాడు" అంది.

ఇల్లు పడిపోతూంది; నిజమే బాగు చెయ్యించాలి. డబ్బెక్కడదేనూ? అమ్మ పూర్వపు మనిషి అరువందలేలా వస్తా యనుకుంటో! అరు కాస్తుకూడా లేవు. ఆరొందలట అమ్మకేమీ కాదు. భారీ ఎత్తున ఖర్చుపెట్టిన చెయ్యి; యిక అమ్మ డానికి పెంటు భూమయినా లేదు; అమ్మేది ఏదయినా వుంటేకదూ; అమ్మ యీదుకొచ్చేది; అదిలేకపోయే నాచదువు ఎగనాం పట్టింది. లేకపోతే యింకా చదువుకోనూ!

"ఏంవిరా! నిన్నటలా వుడాయించే సావు? నీకోసం వెతికి వెతికి వచ్చాను. త్వరగా బయలుదేరు నీ పుణ్యం పుచ్చింది. నాయుడు నిన్ను తీసుకు రమన్నాడు. నలభైవిదు రూపాయల కన్నా దమ్మిడీ ఎక్కువియ్యనన్నాడు" అని ఒకప్రక్క కనుమరుగూ సంతో షంగా చెప్పేడు శంకరం.

ఒల్లంతా పులకించి "అమ్మయ్యా అన్నాడు.

"యిల్లు చెయ్యిమొదళ్ళయినా చల్లనిమాట చెప్పేవు; నాయనా." అంది అమ్మ. శంకరం నేను అట్టే అలస్యం చెయ్యలేదు.

* * *

నాయుడు కొక్క క్షణమయినా తీరికుండదు. ఎప్పుడూ కారెక్కుకుని అదే తిరగడం ఎప్పుడు చూసినా ఆఫీసర్లతోనే రోజూ కేకన్నల కొద్దీ సరుకొస్తుంది. అవన్నీ ఎంటు చేసుకునేసరికి తల ప్రాణం తోకకు వస్తుంది. ఎప్పటి సరుకి ప్పుడు అయిపోవలసిందే. అన్నీ కంట్రాక్టులే. రోజూ అరడజను చెక్కు లయినా వస్తాయి.

ఖర్చు జమా ఒక్కలాగ చూపెట్ట మంటాడు. పంతులు కేషుబుక్కుతో రోజంతా కట్టుకున్నా తెములదు వ్యాపారం! అంతా మోసమే! రోజు కొక డిన్నరుపార్టీ అట! దిబ్బపార్టీ.

రెండు వేళ్లు వచ్చి వుళ్ళాయి; విడిపించమని పదహారు వందలిచ్చాడు. ఈ సరకు ఏడెనిమిదివేలకయినా డిస్ట్రిబ్యూటెంటుకి కట్టాయి జేస్తాడు. ఖర్చు జమా ఒక్కలా చూపెట్టాలట!

వాడి ధర్మమా అని జీతంఖచ్చితంగా యిచ్చేస్తున్నాడు. క్రిందటి నెలజీతం పట్టుగెళ్ళి అమ్మకిస్తే మేరుపర్వతం అంతకుంది. సత్యనారాయణవ్రతం చెయ్యాని విదురూపాయలు దేవుడి పెట్టెలో పెట్టేసింది. నారాయణోచ్చి కూర్చుంటే పదిహేను రూపాయలు వాడెదాన్ని కొట్టింది. బాకీలు తీరుస్తూ ముప్పైఎక్కలు చూసుకుంది. ఇంకా జీతం రావాలంటే పదిహేను రోజులు పడుతుంది. శంకరానికేం అంతా వాడే ఖర్చుపెట్టుకుంటాడు. వాడికి ఏభై రూపాయలు జీతం. నేను చదువుకున్న కాలేజీ చదువు నాకేం తెచ్చింది? వాడికంటే విదురూపాయలు తక్కువ

(మిగతా 6 వ పేజీలో)

బాల్య స్మృతులు

శ్రీ బి. యస్. రాఘవ

పచ్చికబయళ్ళూ మైదానాలు,
భూమి, కంటికగుపించే సమస్తం
స్వర్గకాంతుల కప్పబడే
కలలలో నేనెటుసిరిగినా
ఆకాశంలో నిర్మలమైనశశి
నక్షత్రాలలో స్వచ్ఛమైన జలం!
ఇంద్రధనుస్సు రంగులతేం
భానోదయం ఓపూర్వసృష్టి!
పక్షులకిలకిల
లేదూడలగంతులు
ఆనందానికి కళాత్మకాంతి
సృష్టికి కొత్తనిర్వచనం!
పుడమిసంతోషంతో
సకల ప్రాణులతో
సంతసించే ఓపాపా!
నాచుట్టూ చప్పట్లు
చరిచే ఓగొల్లపాపా!
నీదేఆనందం! ఇదేఆనందం!
ఆనందాన్నానుభవిస్తాం
భూమాత ఒడిలో
కోరికలు నెరవేరుతాయి
తల్లిలాటి మనసుతో
కాలం, శిశువును పెంచుతుంది!
ఉల్లాసపు శిశువును
వామసరూపంలో వున్న
చేతులతో అభిసయంచేసే
తల్లివాడిలో లాలనగా పెరిగే
శిశువును పరికించండి!
చిట్టితండ్రి కన్నుల కాంతులలో
ఏదో స్వప్నం,
ఎటూ ఎరుగని తన మనస్సులో
ఏదోయేదేదో ఊహిస్తున్నాడు
మాతృసంతోష గర్వాలతో
గచ్చిరాని మాటలతో
తన చిన్నగొంతు సంగీతంతో
నటుడుగా అభినయిస్తాడు!
పక్షులుల్లాసంగా పాడనీ
మేకపిల్ల లెగిరిగంతేయనీ
మేంభావాల్తోమీగుంపులో
కలుస్తాం
ఆవాద్యాలుమీహృదయాల
కానందాలు!
హృదయాలలో పొంగేభావాలని
మానవుల కష్టపరంపరను
బాధలనూ వేదనలను
రాబోయేకాలం వేదాంతంతో
సంగీతంగావినిపిస్తాము!
ఊటలూ పచ్చికలు,
కొండలు గుట్టలు
భూమిని కోసుకు
ప్రవహించే వాగులు
అన్నిటినీ మనం ప్రేమిస్తున్నాం!
మరణం పొందుతున్న
మానవుణ్ణయినా
కళ్ళతో విషాదంగా
తిలకిస్తున్నా, అన్నిటినీ!
ఉదయించే భానుణ్ణీ
తల్లివాడిలో శిశువునీ
వికసించే పుష్పాన్నీ
ప్రేమిస్తున్నాను;
(వచ్చే వారం "ఓడ అవ్ ఇంటి మేమన్స్" చదివి)

N. C. Z.
స్ప్రే ప్రోసెస్డ్
స్లిప్స్ మిల్క్ పౌడర్
ఇండియాకు సోలో ఏజంట్లు:
టి.టి. కృష్ణమాచారి అండ్ కో,
మద్రాసు, బొంబాయి,
కలకత్తా, ఢిల్లీ.

వితండ

యుగపురుషుడు వీరేశలింగం

మే 27న వర్ధంత్యుత్సవాలు జరపాలని రాష్ట్రయువజన ఫెడరేషన్ పిలుపు

కరడుగట్టిన ఛాందస భావాలకు వ్యతిరేకంగా విద్యార్థుల యువకుల సహకారంతో సంఘసంస్కరణ మహోద్యమాన్ని నడిపిన యుగ పురుషుడు కందుకూరి వీరేశలింగం గారి వర్ధంతి ఈ నెల 27 వ తేదీన యావదాంధ్రలోని యువజనులు పెద్ద ఎత్తున జరపాలని కోరుతూ ఆంధ్రరాష్ట్ర యువజన ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. నారాయణ రాజుగారు ఈ క్రిందివిధంగా విజ్ఞప్తి చేశారు.

పట్టి పీడిస్తున్న ఈ అభివృద్ధి నిరోధక భావాలను, చెడుగును ప్రతిఘటించి పోరాడాలి. అడుగడుగునా ఎదురైన అడ్డంకులను అధిగమించి ఏవిధంగా పంతులుగారు ముందుకు నడిచారో ఆవిధంగానే ముందుకునడవాలి. ఆ మహనీయుని ఆదుగుజాడల్లో యువతీ యువకులందరని సంఘ సంస్కరణాభిలాషులుగ స్వార్థరహిత ప్రజాసేవకులుగ దేశభక్తులుగ తీయాను చేయవలసిన అవసరం నేడు ఎంతో ఉంది.

అందుచే రాష్ట్రంలోని యువజన సంఘాలన్నీ మే 27 వ తేదీన కందుకూరి వీరేశలింగం పంతులుగారి వర్ధంతి వైభవంగా జరపాలి. సభలు, సమావేశాలు, వైజ్ఞానిక ప్రదర్శనలద్వారా గ్రామ గ్రామాన వినిపించాలి. ఆయన రచనలను ప్రజలలోకి తీసుకొనిపోవాలి."

యుగపురుషుడు తుదిసందేశం

"నా జీవితములో సాధించవల్సిన కార్యము లింకెన్నో వున్నవి. అవి సాధించబడకపూర్వమే అసువులు వీడవల్సి వస్తున్నది. అయినా నా అనుచరులు, మిత్రులు సంస్కారాభిలాషులు నా యీ మిగిలిన బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. అజ్ఞానంలో, అమాయకత్వంలో జీవిత సంస్కారంలేని ప్రజాసామాన్యానికి విద్య, విజ్ఞానం, సమానత్వం. సంస్కారం కలిగించడానికి కృషిచేయాలని కోరుతున్నాను,"

— 1919 మే 27

ఎఫ్రైన్‌బర్గ్ వ్యాసాలు:

సాహిత్యంలో పాత్రలకల్పనా విధానం

పాత్రీకరణ పద్ధతులు: సామాజిక జీవితం

యుద్ధ బీభత్సాలను గురించి "గోయా" చిత్రించినపుడు, అతడు శరీర శాస్త్రాన్ని (అనాటమీ) లెక్కచేయ లేదు. కాని 150 ఏండ్ల తర్వాత కూడా అతడు చిత్రించిన గాఢమైన వాస్తవికతను చూచి మనం ఆశ్చర్యపోతాం.

అన్ని దేశాలలోని అన్ని దశలలోని అకాడమీ చిత్రకారులు వ్రాసిన యుద్ధ చిత్రాలకంటె, గోయాచిత్రించినయుద్ధం వాస్తవానికి సన్నిహితంగా వుంటుంది.

సాధారణంగా ఒక నవలలోని పాత్ర అనేకవ్యక్తుల మేళవం. అనేకమంది ప్రజలను అనేక పార్శ్వాలు కలుసుకొన్నాక అవి సృష్టించబడతాయి. ఆ పాత్రలలో రచయిత తన యావజ్జీవితి అనుభవాన్నీ చొప్పించగాడు. రచయిత తన నవలలో లేక కథలలో, అందరికీ తెలిసిన ఘటనలు మార్చుచేశాడనీ; తమ మాటలను తీసుకు వెళ్ళి మరొకరి నోట చెప్పించాడనీ; ఒక పాత్ర స్నేహితుని బహిరాత్మతని పూర్తిగా చేసు జీవితం గల మరొక్క వ్యక్తికి అనుచ్చాడనీ రచయిత సన్నిహిత మిత్రులు ఆశ్చర్యపోతూ వుంటారు.

అధునిక రచయిత యొక్క మానసిక ప్రయోగశాలను అర్థం చేసుకోడం కష్టమైన పని. మన ప్రక్కనే రచయిత నివసించుతున్నా, అతని నడవడితోను, జీవితంతోను మనకు తగిన పరిచయం వుండదు. ప్రామాణికమైన నవలలలోని (క్లాసిక్స్) పాత్రలు ఎలా ఉద్భవించాయన్న రహస్యాన్ని తెల్సుకోవాలంటే, మనం ఆ రచయిత ఉత్తరాలను తిరగవేయాలి. అతని డైరీలను, నోట్ బుక్కులను పరిశీలించాలి. ఆ రచయిత సమకాలికుల స్మృతిగాథలను అవలోకించాలి. తనకు నచ్చిన ఒక ప్రత్యేక వ్యక్తిని ఆధారం చేసుకొని ఆ నవలలోని పాత్ర సృష్టింప బడలేదనీ, అనేకమంది ప్రజల వ్యక్తిత్వాలను చూచాక రచయిత ఆ పాత్రను సృష్టించాడని అపుడు మనం గ్రహిస్తాం.

అయితే ఆ పరిశీలన మామూలు పరిశీలనగాదు. ఇతరులు అనుభవించి, చెప్పిన విషయాలను స్వయంగా అనుభవించిన దానితో మేళవించిన పరిశీలన అది. నిజంగా సమూనాలుదగిన పాత్రలను, సమాజాన్ని ప్రతిబింబించే నిజమైన పాత్రలను, కళాకారుడైన రచయిత గంభీరంగా చిత్రించడానికి ఈ పరిశీలన తోడ్పడుతుంది.

సమూనాలంటే అర్థం లెక్కలూ అంకెలూ అనికాదు. ఒక నవలలోని పాత్రను బోలినవ్యక్తులు 30 లక్షల మంది వుంటే, సమూనా పాత్రను సృష్టించడంలో రచయిత విజయం పొందాడని, మూడు వేలమంది పాత్రమే వుంటే, ఆ రచయిత విఫలుడయ్యాడనీ చెప్పడం అసాధ్యమైన విషయం. రచయిత తన సమాజ జీవితాన్ని అనుభవించుతాడు. జీవిత సమ్మర్దంలో ఏం జరుగుతూవుందో అతడు చూపించుతాడుగాని అతడు సమాజానికి బయట వుండే జీవితాన్ని చూపించడు. అతడు చలనాత్మకప్రజలను జాతులను చూపించుతాడు. "చాట్స్కీ"ని ఉదాహరణగా తీసుకొంటే లెక్కలు అంకెలతో ఆ పాత్రకు సంబంధం లేదు. కాని సమాజాన్ని అభివృద్ధి కాముక ముఖాలు తీవ్ర ద్వేషాన్ని, అస్పష్టమైన ఆశనూ చాట్స్కీ పాత్ర కలిగిస్తుంది. "గోంచరోవ్" యొక్క ఆబ్లోమోవ్ అనే పాత్రను సృష్టించాడు. విచిత్రమైన ఉదాహరణగా ఆబ్లోమోవ్ పాత్రను అతడు సృష్టించలేదు. అలాంటి వ్యక్తులు సామాజిక విషయాలంతా వాటికానికి చిహ్నాలు గాబట్టి ఆ పాత్రను సృష్టించాడు.

అన్ని కొనిన ప్రేమను తీసుకొంటే, అంత గాఢప్రేమను అనుభవించిన విషయం. కాని అది అందరు మనుష్యులా హత్తుకొనే చిత్రీకరణ.

మన సమకాలికులైన బూర్జువా రచయితలు ఎందుకు అంతటి ప్రజల పోయారు? జీవితం నుండి దూరంగా వారు పరుగెత్తిపోవడంవల్ల, ఇతరులతో ఎట్టి పోలికలేని వ్యక్తులను సృష్టించడం వల్ల వారలా తయారయ్యారు.

వారు చిత్రించిన లాంటి వ్యక్తులు అసలు లేరా? ఉంటారు; మనం అనుకొన్నదాని కంటె ఎక్కువగా వుండవచ్చు. కాని వారిని గురించి వర్ణన పాఠకుని కదల్చలేదు. కారణం, తన యొక్క కాలం యొక్క ప్రతిబింబాన్ని ఆ పాఠకుడు కోరతాడు. స్టెంధాల్ కాలంలో ఫ్రాన్సులో ప్రతి జంక్షన్ వద్దా జూలియన్ సోరెల్, లూసియన్ లెవెన్ లాంటి వ్యక్తులు లభ్యమయ్యేవారని మనం భావించరాదు. అలాంటి రకాలవ్యక్తులు చాలా అరుదని నా అభిప్రాయం. ఆ కాలపు గాఢ కాంక్షల, అభీష్టాల కేంద్రీకృత రూపాన్ని సూచించేటటువంటివి ఆ పాత్రలు. ఇప్పుడు కూడా రూపం మార్చుతో ఆ వ్యక్తులు వున్నారు. అందు చేతనే స్టెంధాల్ పుస్తకాలను ఇంకా చదువుతున్నారు. బహుశా చాలాకాలం వరకు చదువుతూనేవుంటారు.

ఆధునికోటూన్నా నవలలోనిపాత్రలు మానవ గాఢకాంక్షల సముదాయం కాదు. అంటులో కన్పించేవి, కుతూహలం కల్గించుతాయి. అరుదైన తత్వాన్ని ప్రదర్శించుతాయి. అవి మైనపు బొమ్మల ఉండవలసి వి. హోమోసెక్సువలిస్టునీ, తనబిడ్డను ప్రేమించని కారణాన కుంచుకుపోయిన స్త్రీనీ, ఏ కారణం లేకుండానే ఆత్మహత్యా చేసుకొనే వ్యక్తిని ఈ నవలలు చిత్రించుతున్నాయి.

ఏలా ఆధునికుని ఘటన రచయిత సృష్టిని సాధారణంగా పరిశీలించవచ్చు. కాని కొంచెం ఆలోచించిన విధవానిని గురించి కొంటెనేగాని, ఆ తెలుగుతనాని వ్రాయడు. ఒక యువతి లేక ఘటన రచయితకు అర్థంకావచ్చు. రచయితకేగాక ఇతరులకుకూడా అర్థంకావచ్చు. కాని మామూలు విలువలు ప్రతిబింబించే ఘటనలు వ్యక్తులు అతని బుద్ధిలో నిలవలేవు.

ఒక సమకాలీన పాత్రలు ఫోటోగ్రాఫుల సంఘటితం కాదు. లేక ఒక్కొక్కదానికి సంబంధించిన ప్రశ్నలపంపుల ఫలితం కాదు. రచయిత చిత్రాలలో ఆ వ్యక్తులే అయినా వారు వాస్తవిక వ్యక్తులే. ఎందుచేతనంటే, జీవితాన్ని లోతుగా చూచి అన్వయించుకొనిన నైపుణ్యం గల రచయిత ఆ పాత్రలకు జీవం పోస్తాడు. తనుసృష్టించినపాత్రలతో రచయిత ప్రపంచాన్ని నింపుతాడు. "గ్రిబాయెడొవ్" "wit works woe" (నవ్వు నాల్గు విధాల చేటు) అన్న గ్రంథం వ్రాసేవరకు చాట్స్కీ లాంటి వ్యక్తులు రష్యాలో వున్నారా? ఉన్నారు. అయితే ఆ వ్యక్తులే తెమో పాత్రలలాంటివారని గ్రహించలేదు. వారిచుట్టూ నున్న ప్రజలు కూడా వారిని స్పష్టంగా అర్థంచేసుకోలేకపోయారు. ఈ గ్రంథం వ్రాశాక, "అనుగో చాట్స్కీ" అనడం పరిపాటి అయిపోయింది. గోగోల్ తన గ్రంథాలలో అనేక తిరాలవాళ్లను పరిచయం చేశాడు. అనేకమందిని గుంపుల కొలదీ ప్రవేశపెట్టాడు. ఈనాటికీ ఖ్లెస్టకొవ్ లాంటి అధికారుల్ని, లాంచిన్స్కీ మనం చూస్తూనే వుంటాం. "మానిలొవ్ వ్యక్తి" ఇప్పుడూ చూస్తూనేవుంటాము. ("మానిలొవ్ తత్వం," అంటే, నిర్ధిష్టమైన లక్షణాలు కాదు, లక్షణం, ఉద్దేశ్యాలు. గోగోల్ వ్రాసిన "డెడ్ సోల్స్"లోని ఒక పాత్ర మానిలొవ్.)

లీనా, ఆన్యా, జెమ్మా అనే పాత్రలు యువకులు, నిజం ఈ యువకులు తమ్మట్లుగానే ఊహించి ప్రేమించుకుంటారు. గోర్కీ వ్రాసిన "అమ్మ" మనకు ఒక వ్యక్తిగా కన్పించుతుంది. ఆమె మనకు కల్పిత పాత్రగా కాక, నిజంగా జీవించుతున్న పాత్రలాగా కన్పిస్తుంది.

రచయిత కృషిలో కూడా కష్టమైన పని పాత్రలను కల్పించడం. ఒక యాత్ర వస్తువులాగా ఆ యాత్రను సృష్టించడం సాధ్యంకాదు. అది చాలా క్లిష్టమైన పరిణామం.

(శేషం)

సులేఖా
పార్టన్ పేనా ఇంకు
లోకములో ప్రఖ్యాతిగాంచి వ్రాయుటకు తగిన ఇంకు
(అన్ని పాపులలోను దొరుకును)
PERMANENT BLUE BLACK
SULEKHA WORKS LTD.
SULEKHA PARK, CALCUTTA 32

దాక్షిణాత్య సంస్కృతి అనేశబ్దం అర్థశూన్యం

హైద్రాబాద్ విభజన వ్యతిరేకులను నిరసిస్తూ ఆంధ్ర మహాసభ మెమొరాండం

తెలంగాణా ఆంధ్రమహాసభ ఫజలాలీ కమిషనుకు భాషారాష్ట్రాల నిర్మాణంగురించి, ముఖ్యంగా హైద్రాబాద్ విభజన, విశాలాంధ్ర నిర్మాణం సందర్భంలో జనించే వివిధ సమస్యలను వివరిస్తూ ఒక మెమొరాండాన్ని అందజేసింది. దానిలో రాష్ట్రవిభజన వ్యతిరేకులు "దాక్షిణాత్యసంస్కృతి" నినాదానికి అర్థంలేదని తూర్పారబట్టారు.

ఆంధ్రమహాసభ 1928 లో కాంగ్రెసు ఇచ్చిన సహాయ నిరాకరణోద్యమ కాలంలో జన్మించింది. నిజాము నిరంకుశపరిపాలననుంచి ఆంధ్రభాషను, విజ్ఞానాన్ని పరిరక్షించడానికై ఇది యేర్పడింది. 1946-47 రోజులలో నిజాము భారత యూనియనులో చేరనిరాకరించి దానికి వ్యతిరేకంగా తుపాకులు పాగిస్తున్న కాలంలో ఆంధ్ర మహాసభ నిజాము సెడుగొడ్డి నిలబడింది. నిజాము సైన్యాలకు, రజాకారు మూకలకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల్ని సమీకరించి నిజామును లొంగదీసింది. నేడీ సంస్థకు తెలంగాణాలో అమితమైన పలుకుబడివుంది. ఆంధ్ర మహాసభ వాక్కు తెలంగాణా ప్రజలవాణి. మెమొరాండంలో వారు తెలిపిన ప్రధాన విషయాలు ఇవి.

విశాలాంధ్ర నిర్మాణానికి ప్రధానమైన ఆటంకం ప్రస్తుతంవున్న హైద్రాబాదు రాష్ట్ర వ్యవస్థయేనని, దానిలో 50 వేల చదరపు మైళ్ళ వైశాల్యం కలిగి, కోటి మంది తెలుగు ప్రజలు నివసిస్తున్న తెలంగాణాజిల్లాలు అంతర్భాగంగా వుండిపోయాయని మెమొరాండంలో పేర్కొనబడింది.

విశాలాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వపక్షం, ప్రతిపక్షాలు, ప్రజలు ఏవిధంగా ఉత్సాహపడుతున్నారో సవివరంగా తెలిపి వారిట్లా వ్రాశారు:

"కాని, కొందరు భాషారాష్ట్రాల నిర్మాణాన్ని వ్యతిరేకించేవారు, హైద్రాబాద్ విభజన చేయరాదనేవారు, ప్రత్యేక తెలంగాణా, స్వతంత్ర మరాఠ్వాడా రాష్ట్రాలుండాలనేవారు లేకపోలేదు. ఈలా చెప్పే వారంతా పైనుంచి వచ్చి ఏ హైద్రాబాదులోనో మకాం పెట్టిన ఆంధ్రేతరులే. ఈమాదిరి జనమే దేశంలో నలుమూలల ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా యిటువంటి విచ్ఛిన్నకరాభిప్రాయాల్ని కెలిబుచ్చుతున్నారు. ఈసందర్భంలో ఒకటి గమనించాలి. హైద్రాబాద్-సికింద్రాబాద్ లలోని ఆంధ్రేతరులలో చాల హెచ్చుమంది, దూరదృష్టిగల ఆంధ్రేతర శాసనసభ్యులు, చాలమంది ఆంధ్రేతర మేధావులు హైద్రాబాదు విభజనను, విశాలాంధ్ర నిర్మాణాన్ని కోరుతున్నారు.

"స్వతంత్ర తెలంగాణా కావాలనడం కార్యాచరణకు సాధ్యంకాని నినాదం. దానికి భాష, సంస్కృతి, ఆర్థికపరిపాలన విషయాలు ఏవిధంగానూ పనికిరావు. ఈ విషయాన్ని ఆ నినాదం కెక్కుతున్నవారు కూడా ఎరుగుదురు. గాని, హైద్రాబాద్ రాష్ట్రాన్ని ఒడగొట్టరాదనేది ప్రజలముందు నిలబడటమనే భయంతో వీరీ నినాదం ప్రారంభించారు.

"ఈ సందర్భంలో మరొకటి కూడా చెప్పవలసివుంది. హైద్రాబాద్ సికింద్రాబాదులను ఆంధ్ర రాష్ట్రంనుండి వేరుపరచి ప్రత్యేకరాష్ట్రంగా కేంద్రం చేతిలో వుండాలని కొందరు వాదిస్తున్నారు. వీరుకూడా తమ కుట్రలను చాటుమాటునే సాగిస్తున్నారు. ఈ నగరాలలో అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తున్నారని, "దాక్షిణాత్య సంస్కృతి" అక్కడ వృద్ధిపొందిందని వీరు వాదాలు తెస్తున్నారు. ఈ వాదనలతోనే గతంలో నిజాము ఆంధ్ర, కన్నడ, మహారాష్ట్ర భాషల్ని కలపకుండా చేశాడు.

"వాళ్ళిప్పుడు ఉద్దేశ్యాలు బాగుపడ్డాడు. ఇంక "దాక్షిణాత్య సంస్కృతి" అంటూ చెప్పే మాటలు పట్టి చెప్పే మాత్రమే. ఆంధ్ర, కన్నడ, మరాఠీ సంస్కృతులే గాని దాక్షిణాత్య సంస్కృతి అంటూ లేనేలేదు. ఈ నగరాలలో అన్యదేశ సంఖ్యాకులు తెలుగువారు. ప్రతుకు తెరువుకోసం వచ్చినవారు కొందరక్కడికి కాపురం వచ్చినంత మాత్రాన ఆ పట్టణాలు తెలుగు నగరాలు కాకపోవు. నిజాముతోపాటు ఆయన ప్రచారంలోకి తెచ్చిన "దాక్షిణాత్య సంస్కృతి" నినాదంకూడా ఇలాగే కాలగర్భంలో కలిసిపోయింది. హైద్రాబాదు రాష్ట్ర విభజన జరిగితే మిగతాదికూడా అంతమైపోతుంది."

హైద్రాబాద్ విభజనకలవ ఆధికంగా, పరిపాలనా వ్యవహారాలలో కలిగే సౌకర్యాలను, తొలగిపోయే అసౌకర్యాలను వివరిస్తూ మెమొరాండము అల్పసంఖ్యాకుల విషయంలో హామీల నిచ్చింది. అల్పసంఖ్యాకుల భాషకు, సంస్కృతికి రాజ్యాంగ చట్టములో యిచ్చిన రక్షణలనే గుర్తుతెస్తూ క్రింది విధంగా భాషారాష్ట్రాల బాధ్యతలను వివరించింది.

"ఈ అల్పసంఖ్యాకులకు వారి మాతృభాషలో విద్యాబోధనకు సౌకర్యాలు కలిగించడం భాషారాష్ట్రాల ప్రధాన బాధ్యత. ఉద్యోగాల విషయంలో ఏ మాత్రమూ పక్షపాతంచూపరాదు. ఈవిధానాన్ని భాషారాష్ట్రాలు అక్షరశః పాలించేటట్లయితే, భాషారాష్ట్రాల నిర్మాణానికి అల్పసంఖ్యాకుల సమస్య అడ్డంరావలసినఅవసరమేలేదు."

బ్రిటిషు ప్రభుత్వం, నిరంకుశంగా, యేర్పాటు చేసిన పరిపాలనా విభాగాలను తప్పజేసి, రాష్ట్రాల నన్నిటిని సమీప భవిష్యత్తులో పునర్నిర్మాణం చేయాలని ఖచ్చితమైన ప్రజలందరూ, నాలుగైదు సంవత్సరాలుగా, కోరుతున్నారు. బ్రిటిషు పరిపాలకులు, పూర్వాపరాలు చూడకుండా, ఒకే భాషను మాట్లాడే ప్రజలను గూడా విడదీసి, విభిన్న రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనం చేశారు; అలాగే, అంతే పూర్వాపరాలు చూడకుండా విభిన్న భాషలను మాట్లాడే ప్రజలను మద్రాసు ప్రెసిడెన్సీలాగా, ఒకే ప్రభుత్వం క్రిందికి గూడా తీసికొనివచ్చారు. ఫలితంగా, విభిన్న భాషలు మాట్లాడే యిరుగు పొరుగు ప్రజల్లో అనుమానాలూ, అనవసర ఘర్షణలూ కలిగేందుకు కారణాలు పుష్కలంగా ఏర్పడ్డాయి. అంతేగాదు. ఇంగ్లీషువారు తీసికొనివచ్చి ప్రభుత్వ భాషగా స్థాపించిన ఉర్దూ భాషద్వారా, ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతనూ, అభివృద్ధినీ, అరికట్టాలనుకూడా, అణచేందుకూ తగిన అవకాశాలు గూడా కల్పించబడ్డాయి. అందుచేత జేష పరిపాలనలో ప్రజలు పాల్గొనటం అసంభవం అయిపోయింది. కాగా ప్రస్తుత స్థితిని మార్చటం అవసరమనే నిర్వివాదాంశం.

రాష్ట్ర పునర్నిర్మాణానికి సిద్ధాన్తం చేయబోతున్న యీ కమిషన్ భాషారాష్ట్రాల సూత్రాన్నే ప్రధానంగా పాటించాలని మా నిశ్చితాభిప్రాయం.

తమిళరాష్ట్రావశ్యకతను గుర్తించి, భారతదేశంలో అంతర్భాగంగా తమిళరాష్ట్రాన్ని సత్వరంగా స్థాపించాలని మా దృఢాభిప్రాయం. తమిళరాష్ట్రావాంఛ గడచిన కొద్ది సంవత్సరాలుగా పుంజీభూతరూపాన్ని దాల్చింది; అన్ని వర్గాల ప్రజలూ యీ వాంఛను బలపరుస్తున్నారు. తమిళనాటి ప్రజల ఈ మనోభావాన్ని తీర్చకుండా నాయినా వెయ్యటం సాధ్యమయ్యే పనికాదు.

కన్నడ, మలయాళ భాషలను మాట్లాడేప్రాంతాలను మినహాయించగా మిగిలిన ప్రస్తుత మద్రాసు రాష్ట్రాన్ని తిరువాన్కూరు కొచిన్ రాష్ట్రాలలో తమిళ భాషను మాట్లాడే ప్రాంతాలనూ కలిపి, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో అవసరమైన సరిహద్దులను నిర్ణయించి వెంటనే మేం కావాలనే తమిళ రాష్ట్రాన్ని యేర్పరచాలని కోరుతున్నాం.

అట్లాగే ప్రస్తుత మద్రాసురాష్ట్రంలోని మళయాళభాషమాట్లాడేప్రాంతాలనూ, కన్నడభాష మాట్లాడే ప్రాంతాలనూ వరుసగా, మాతృదేశంగా యేర్పడే కేరళ కన్నడ రాష్ట్రాలలో చేర్చాలని కోరుతున్నాం. కిల్లికంగా ఏర్పాటుచేయబడిన తమిళనాడు రాష్ట్రంలోవుండడం వలన, ఆ యా భాషలు మాట్లాడే స్వప్రాంతాలకు దూరంగా వుండటం వలన ఆయాప్రాంతాల అభివృద్ధి ఇదివరకే తీవ్రంగా కుంటువడింది. కనుక ఆ రాష్ట్రాల నిర్మాణంగూడ జాగు చెయ్యకుండా తమిళనాడుతోపాటు రాష్ట్ర పునర్విభజన జరిగినప్పుడే చేయవలసిందని కోరుతున్నాం.

తిరువాన్కూరు - కొచ్చిన్ లలోని తమిళభాష మాట్లాడే ప్రాంతాలను తమిళరాష్ట్రంలో చేర్చవలసిన తమిళ ప్రజలందరూ ప్రధాన సమస్యగా పరిగణించుతున్నారు. తమిళజిల్లాలతో అన్ని విధాలా సంబంధమున్న ఆప్రాంతాన్ని బలవంతంగా తిరువాన్కూరుకొచ్చిన్లలోనే వుంచటమంటే ఆ ప్రాంత సహజాభివృద్ధిని అరికట్టడ మౌతుంది. ఆ ప్రాంతాన్ని ఒకేభాష, ఒకేసంస్కృతి ఒకే విధమైన ఆర్థిక విధానమూ వున్న తమిళరాష్ట్రానికి దూరంగా వుంచటం అన్యాయం; అక్రమం.

మరి యిరువు పొరుగు రాష్ట్రాలలో తమిళభాషను మాట్లాడే ప్రాంతాలు కొన్ని వున్నాయనే విషయం మీకు తెలుసును. కాని ఆ సమస్యను భారతదేశంలో అంతర్భాగంగా వుండే సోదర ప్రజలంగా చర్చించుకొని పరిష్కరించుకోవలం. ఇందుకు ఆధారముగా మా కేంద్ర కమిటీ మెమొరాండంలో పేర్కొన్న విధంగా ఆయా రాష్ట్రాల సామీప్యాన్ని బట్టి, ఫిర్కాలనూ, తాలూకాలను బట్టి, గాకుండా గ్రామముల రీత్యానే, నిష్పక్షపాత ప్రాంత నిర్ణయం చేసికొంటూ, మైనారిటీ భాషలను మాట్లాడే ప్రజల హక్కులకు కావలసిన సంరక్షణలనేర్పరుచుకుంటాం.

సరిహద్దుల సర్దుబాటుల్ని తర్వాత ఏర్పరచే సరిహద్దుల సంఘానికి వదలివేసి, తమిళరాష్ట్రావశ్యకతని గుర్తించి, సత్వరరాష్ట్ర సంస్థాపన చేయటమే ప్రస్తుత ముఖ్యంగా, అత్యవసర విషయమూనని, మాతోపాటు తమిళనాడు ప్రజలందరూ కోరుతున్నారని మా అభిప్రాయం.

ఈ సందర్భంలోనే మరో విషయాన్ని గూడ మీ దృష్టికి తేదలచుకున్నాం: ప్రస్తుత మద్రాసురాష్ట్రాన్ని ప్రస్తుత తిరువాన్కూరు - కొచ్చిన్ రాష్ట్రాన్ని, గోకరంకుండి కజ్యాకుమారి అగ్రహారకూ వున్న 'పశ్చిమ తీర' ప్రాంతాన్నీ కలిపి, ఒకే గాటను కట్టివేసి, 'దక్షిణరాష్ట్రం'గా ఏర్పరచాలని కొంతమంది కేకలు వేస్తున్నారు. కాని ఆ సూచనలన్నీ వాస్తవానికి దూరమైనవి; విచ్ఛిన్నకరమైనవి; ప్రత్యేక భాష మాట్లాడే ప్రజలందరూ కలిసి ప్రత్యేక రాష్ట్ర నిర్మాణంకోసం చేసే పోరాటాలనూ, ఆయా ప్రజల ప్రగాఢ వాంఛనూ గణించటంలేదు; ప్రజల ప్రజాస్వామ్యాభివృద్ధినీ, వికసత్యాన్నీ అరికట్టి అనేక దుష్ఫలితాలకు కారణమై ప్రజల అసంతృప్తికీ, యీ కమిషన్నీ నాడు వేసినందుకూ, దారితీసిన బ్రిటిషు విధానాన్నే నిలబెట్టాలని చూస్తున్నాయి. కాగా యీ సూచనలను ప్రజలందరూ వ్యతిరేకించి తీరుతారని తెలియజేస్తున్నాం.

'ద్రవిడ స్థానం' కావాలనే కోరికగూడ అలాంటిదే; హానికరమైనది. విచ్ఛిన్నకరమైనది. ఈ కోరిక నాధారంగా తీసికొని వారికే ప్రాంతాలను కావాలంటున్నారో తెలియదు గాని ఒక్క విషయం మాత్రం ఒప్పుకోవాలి. ఏకీ ఏమైనా ప్రజాసామాన్యం అంతా తమిళంకాని మరో భాష మాట్లాడే ప్రజలపట్ల విశాలాంధ్ర నిర్మాణం జరగకపోతే ఆంధ్రజాతి ఆర్థికాభివృద్ధికి గాకుండా పోవటమేగాక ఆంధ్రేతరులు అనుకోగలిగిన విషయమే. అలాంటి విశాలాంధ్ర నిర్మాణానికి అవకాశం ప్రసాదించడానికి ప్రజాస్వామ్యవాదులు అంధ్రప్రజలకు ఆదేశాలు పంపుతారని ఈ నా కాశాభావం. ఈ సమగ్ర 'ఆంధ్ర దర్శిని' సంపాదకులు మరి ఇదివరకే ఆంధ్ర జాతి చరిత్రకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఏకీకృతం చేసి ఆంధ్ర ప్రజల కందించడానికి పూనుకోవడం ప్రశంసనీయమైన విషయం.

ఆంధ్రదేశాన్ని గురించి ఇంతే కాదు వారాన్ని ఒకచోట ఏరి కూర్చి ఇవ్వగలిగిన తొలి గ్రంథమిదే.

'ఆంధ్రదర్శిని' ఆంధ్రుల ప్రాచీన చరిత్రను సంక్షిప్తంగా యివ్వడంతో ప్రారంభించబడింది. తరువాత ప్రత్యేక భాషారాష్ట్రం కోసం, తెలుగుజాతి వ్యక్తిత్వంకోసం ఈ శతాబ్దం ఆరంభం నుండి నేటివరకూ ఇటు ఆంధ్రప్రాంతంలోనూ, అటు తెలంగాణాలోనూ జరిగిన కృషి, సాగించిన పోరాటాలు సమీక్ష చేయబడ్డాయి.

ఆంధ్రదేశపు సర్వతోముఖస్వరూపం, భౌగోళిక స్థితి, జలాభా, వృక్షాలు, మొదలు నాగల వివరాలను యివ్వడంతో తృప్తి చెందకుండా, ఎంతో కృషి సలిపి, ప్రస్తుత ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ జిల్లాల చరిత్రలను గూడా సమగ్రంగా సేకరించి 230 పుటల్లో సంపాదకులు ఈ గ్రంథంలో పొందుపరచారు.

ఈ భాగంలో ఆయా ప్రాంతాలకు సంబంధించిన చారిత్రక విశేషాలతోపాటు, జిల్లాలకుసంబంధించిన యావత్తు ఇతర సమాచారం ఇవ్వబడింది.

ఆంధ్రలో వ్యవసాయం, పంటలు, పశుసంపద, పరిశ్రమలు, ఖనిజ సంపద, వాణిజ్య వ్యాపారాలు, రహదార్లు, బ్యాంకులు, ఇన్సూరెన్సు, జలవిద్యుత్సత్తి స్కీములు, విద్య, ఆరోగ్యం మొదలుగాగలసమస్యలకు సంబంధించిన సమాచారమంతా 'దర్శిని'లో వివరంగా పొందుపరచారు.

ఇవిగాక ఆంధ్రలో సహకారోద్యమం, తెలుగు పత్రికలు, ఆంధ్ర ప్రచురణాలయాలు, గ్రంథాలయోద్యమం, 50 సంవత్సరాల ఆంధ్ర సాహిత్య సింహావలోకనం, ఆంధ్ర నాటక కళా పరిణామం, తెలుగు సినిమా పరిశ్రమ, తెలుగువారి చిత్రకళ, ఆంధ్రదేశంలో పురాతన సంపద, చారిత్రక స్థలాలు, పుణ్యక్షేత్రాలు - వీటన్నిటిని గురించి సమగ్రంగాల్లో కృషి చేస్తున్న ప్రముఖులు రచించిన వ్యాసాలను ఆంధ్రదర్శిని తెలుగు ప్రజలకు సమర్పించింది.

ఆధునిక యుగంలో ఆంధ్రజాతి అభివృద్ధికి ఎంతగానో సహాయపడి ఆంధ్రమహాపురుషులుగా పరిగణించబడుతున్న కందుకూరి, గురజాడ, కోటగిరి, జూగేళ్ళరావు పంతులు గార్ల జీవిత విశేషాలనూ వారు తెలుగు జాతికి చేసిన మహత్తర సేవను వివరించుతూ వ్రాయబడిన ఒక చక్కటి వ్యాసంకూడా ఆంధ్ర దర్శినిలో ఇవ్వబడింది.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన నేటి కవుల, కథకుల - 150 మంకంటేపైగా జీవితవిశేషాలు సమకూర్చి అందజేశారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన పార్లమెంటు సభ్యుల, శాసనసభ్యుల జీవితవిశేషాలుకూడా క్లుప్తంగా యివ్వబడినాయి.

తెలంగాణాకు ప్రత్యేకంగా సంబంధించిన వివిధ విశేషాలను క్రోడీకరించుతూ శ్రీ యస్. వి. కె. ప్రసాద్, ఎ. అంతిరెడ్డిగార్లు వ్రాసిన 200 పుటలకు పైగా ఉన్న భాగం ఆంధ్ర దర్శినికి ప్రత్యేక విశిష్టతను తెచ్చిపెట్టిందంటే అతిశయోక్తి కాకపోదు.

ఇవిగాక అదనంగా ఆంధ్ర, హైద్రాబాద్, కేంద్ర ప్రభుత్వాలకు సంబంధించిన బోర్డులు, పౌనికంపనీలు, తంతి తపాలా, వ్యవసాయశాఖ సమాచారం, జనగణ ఎన్నికలు, ఆంధ్రలో కొండజాతులకు సంబంధించిన వివరాలు యివ్వబడినాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఒక ప్రత్యేక వ్యాసం కూడా ప్రచురించబడింది.

గ్రంథానికి చివర చేర్చబడిన విశాలాంధ్ర పటం ప్రత్యేకంగా పేర్కొనదగినది ఉంది.

ఆంధ్రదేశ సమగ్ర స్వరూపాన్ని తెలుగు ప్రజల ముందు పెట్టుటకు జరిగిన ప్రయత్నాల్లో ఇదే తొలి ప్రయత్నమైనప్పటికీ, సంపాదకులు తమ కృషిలో కావలసినదల్లా విజయం పొందగలిగారని చెప్పవచ్చు. ఇందుకు సహృదయులంతా వారి నభినందించుతారు.

అయితే ఇది ప్రత్యేకంగా ఆంధ్రదేశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి అందజేయడానికి ఉద్దేశించబడి నప్పటికీ, భారతదేశానికి, ప్రపంచానికి సంబంధించిన విశేషాలకు కనీసం నూరు పుటలయినా కేటాయించి వుంటే యుక్తంగా ఉండేది. దాని ఇప్పటికే 12వ పుటలకు పైగా ఉన్న గ్రంథం మరింత విస్తరించగలదని సంపాదకులు పంపే వివరాలుతెలుపుతున్నాయి. ఇదివరకు ప్రచురితమైన ప్రజాఉద్యమం ఆంధ్రదేశానికి సంబంధించిన విషయాలకు పరిమితమైనప్పటికీ ప్రస్తుతమున్న సమాచారాన్ని కొంత వరకు లిప్తపరచి, భారతదేశ, ప్రపంచానికి సంబంధించిన భాగాన్ని చేర్చితే పాఠకులకు చాల ఉపయోగకరంగా వుండగలదు.

అలాగే భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో విశిష్ట స్థానాన్నాక్రమించిన ఆంధ్రుల పోరాట చరిత్రకొక అధ్యాయాన్ని కేటాయించడం అవసరం.

ఇటు ఆంధ్ర, అటు తెలంగాణా కూడా ఉన్నుడి రాష్ట్రాల్లో ఉన్నందున ఆంధ్రదేశానికి సంబంధించిన ప్రత్యేక సమాచారాన్ని సేకరించడం ఎన్నో పరిమితులతోనూడిన కష్టతరమైనదని. అయినప్పటికీ ఇంతటి సమగ్ర సమాచారాన్ని ఆంధ్రదర్శిని ద్వారా తెలుగు ప్రజలకు అందజేసిన సంపాదక వర్గాన్ని విశాలాంధ్ర ప్రచురణాలయం వారిని ఆంధ్ర ప్రజలు అభినందించడమే గాక వారికి ఇంకా తగు ప్రోత్సాహమిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.

"ఆంధ్రదర్శిని" ఆంధ్రాభ్యుదయాన్ని కాంక్షించి, అందులోనం తన వోపాన శక్తిని కృషి చేస్తున్న ప్రతి ఒక్కరి చేతిలోనూ, ప్రతి ఒక్క ఆంధ్ర శాసన సభ్యుని చేతిలోను ఉండవలసిన గ్రంథరాజం. అలాగే అనేకచోట్ల అనేక గ్రంథాల్లోఉండి, ప్రజలందరికీఅందుబాటులోలేని ఆంధ్రదేశానికి సంబంధించిన అమూల్యమైన సమాచారమంతా ఒకే చోట ఏరి కూర్చి ఆంధ్రకు సంబంధించినంతవరకూ ఒక విజ్ఞాన సర్వస్వంగా రూపొందించబడిన ఈ 'ఆంధ్ర దర్శిని' తెలుగుదేశంలోని ప్రతి ఒక్క గ్రంథాలయాన్ని, ప్రతి ఒక్క ప్రజా సంస్థ కార్యాలయాన్ని అలంకరించవలసిన ఉత్తమోత్తమ గ్రంథం.

— బొమ్మారెడ్డి.

సత్వరమే తమిళనాడు రాష్ట్రసంస్థాపన నావశ్యకత

ఫజ్లాలీ కమిషన్‌కు తమిళనాడు కమ్యూనిస్టు కమిటీ మెమొరాండం

తమిళనాడు కమ్యూనిస్టు కమిటీ రాష్ట్రాల పునర్విభజన సంఘానికి సమర్పించిన నివేదికలో భారతదేశంలో అంతర్భాగంగా, భాషా ప్రాతిపదికమీద, మద్రాసు రాజధానిగా, తమిళనాడు రాష్ట్రాన్ని సత్వరం స్థాపించాలనీ, సరిహద్దుల సమస్యను చూపి జాగుచేయరాదనీ, ఆ సమస్యను సరిహద్దు నిర్ణాయక సంఘానికి నదలివేయమనీ కోరింది.

పడిపోయిన కొంపలు

(శివ పేజీ తరువాయి)

తెచ్చింది. చదువురాకపోయినా వాడే నయం. ఇదయినా వాడి ధర్మమా అని కొన్నాడు.

ఈ పదహారువందలూ నాదయితే ఎంత బావుండును? ఇల్లు తిరిగేయించుకొందును. బట్టలన్నీ చినిగి పోయాయి ఎప్పుడు కుట్టుంచుకున్నవి? కాలేజీలో చేరకప్పుడు. అప్పుడే మూడేళ్లయింది. ఇంకా వుంటాయా?

పదహారు వందలు అబ్బ? మన కెన్నాళ్లు పడుతుందో? కళ్ళజాసే సరికి. పట్టుకు పోతేనో? ఛీ! వెధవ బుద్ధి. దొంగతనం చెయ్యాలా! అసలు ఈ డబ్బు పట్టుకుని పారిపోతే నాయుడు వూరుకుంటాడా?

నాయుడు బదులయినా యివ్వడు. నిన్నను లెఖ్ఖలన్నీ వ్రాసేపంతులు వాడడిగితేనే లేదు పొమ్మన్నాడు పైగా జీతా లియ్యలేక నానా సంకలూ నాకు తున్నాడట! నాయుడుగారి పొట్ట గుమ్మడికాయలా పెరుగుతుంది. కాళ్లూ కూర్చుంటే స్టీరింగు తిప్పడానికి చేతులక్కర్లేదు కడుపుతోనే తిప్పుకుంటాడు. ఆ కారుతో జిల్లా అంతా రోజూ దొర్లుతూంటాడు, నోట్లో ఏ పలుకూ లేకపోయినా జిల్లా అంతా వాడి పలుకుబడే. దాన్ని వినియోగించి లక్షలకి లక్షలు నోట్లు కోస్తున్నాడు. ఈ తరం వ్రాయడం రాదు ఎవరితో వ్రాసి పైపు చేస్తే అదుగున సంతకం పెడతాడు.

నేను పదహారు వందలూ పట్టుకుని ఆంధ్రా బ్యాంకు మైలన్నరా నడిచి రిక్షా సీరులు పుచ్చుకుని ఆ గూడ్సు యార్డుకి వెళ్ళి దిగినసరుకునంతా బళ్ళకెత్తించి ఎండలో గుండుమాడ్చుకుని రావాలి. అణాయిచ్చి డబ్బాటీ త్రాగడానికయినా యివ్వాళ జేబులో కానీ లేదు. జీతంలో అడ్వాన్సు అయినా యివ్వడు. ఇంతో అంతో గడిస్తున్నా బ్రతుకొక్కటేగా వుంది.

అమ్మ జెప్పినసలహా బావుంది. శంకరాని కాశచ్చింది. రెండు నుండువాలాలోగిలి ఎంత కూలుగున్నా పరిశుభ్రమైన పెంకు కొంతదొరకుతుంది ఎన్ని వానల దెబ్బతింటున్నా దూలాలు పుచ్చిపోయి వుంటాయి. ఇలాగానే వున్నాయి. ఇప్పుడప్పుడు మహారాజులుపని. అదూలాలన్నీ కిందకు దూలాలే.

మహారాజులాగ ముందు మూడు గదులూ కట్టుకొనవచ్చు ధర్మంగా, ముచ్చటగా వుంటుంది. ముందు మూడు గదుల పట్టాలు, ఏంచెయ్యకపోయినా దాన కనుపించడంలేదు. వారాలాగ ఇంటి మీద పెంకు వేయించుకున్నాడు. చుట్టూ ప్రహరీగోడలూ కట్టిస్తానంటే లక్ష్మి వరించింది నాకూ కిటుకు వాడికి తెలీదు. లేకపోతే మేడకట్టించడం నాయుడుకి డబ్బు కాపాలం కాకపోతే అదే కట్టుకుని బోర్డు. లగిలించుకుంటే చాలు పరిగ సర్లయి చెయ్యకుండానే చెక్కులొచ్చి పడతాయి వాడికి. కొంత మంది జీవుర్లున్నారు ప్రసాదం పుచ్చుకుని వరాలిచ్చేవారు.

చేంకు దగ్గరకొస్తుంది. యిక్కడెంత సేపు నిలువు జపం చెయ్యాలో?

శంకరంలా వుంటే! సందులోనుండి పరుగెత్తుకొస్తున్నాడు. ఏం పుట్టెముల్నిగోయింది చెప్పమ్మా? ఈ డబ్బు పట్టుకు పారిపోతానంటున్నారా? వీళ్ళింతేనా.

"రామం! ఏయ్ రిక్షా! ఇలారా! రామం! ముందు రిక్షాలో ఎక్కు అర్జంటుగా వెళ్ళాలి!" అన్నాడు.

వాడి ధోరణి ఎవరికీ అర్థమయే సరళిలో లేదు. నేను మాత్రం నిర్ఘాంతపోయాను. నేనేం తప్పు చెయ్యలేదే! హంతకుడిని పట్టుకొని నీతీసు కెడుతున్నట్టు యీ శంకరం ఏంచేసి? వీడి తలంపు?

"ఎందుకూ?" అన్నాను రిక్షాలో కూర్చుంటూ.

"తరువాత చెబుతాను" అని రిక్షాని పొమ్మని చెప్పేడు నా ప్రక్కనే కూర్చుని.

రోడ్డంతా రణ గుణ ధ్వనులతో కిటకిటలాడుతూంది రిక్షా విసురుగా త్రొక్కుకుపోతున్నాడు. ఏమిటన్నట్టు వాడి ముఖంలోకి చూశాను గంభీరంగా లేదు. కళ్లు చెమ్మగిలి వున్నాయి. రోజూ అవుపించే చిరునవ్వు వాడిముఖంలో శూన్యం.

ఎంత మాటాడిద్దామన్నా వాడు పెగిలేటట్టులేదు. నా కిదంతా అగమ్యగోచరంగావుంది. గుండెలు బరువెక్కినాయి. వైతాళికుడిగా కూర్చున్నాను. ఆఫీసు వరండాలో సంతులున్నాడు. రిక్షా ఆగింది.

"గామంగారు! మీరు దబ్బున హాస్పిటలుకి వెళ్లండి. నేను యిప్పుడే వస్తాను కారు రాగానే" అన్నాడు.

నాకేంఅర్థం కాలేదు. "ఎందుకూ?" అంటూ డబ్బు సంతుజేతిలో పెట్టేను.

"అడగటంకాదు శంకరంగారు చెప్పలేదూ? మీ వాళ్లంతా వచ్చేరు. మీ లక్ష్మిగారికి డెబ్బతగిలిందట దబ్బున వెళ్లండి. డాక్టరు తనికీ చేస్తున్నాడట" అన్నాడు పంతులు. నాకు మాటరాలేదు. లోకం అంతా తిరుగుపోయింది శంకరం నన్ను పట్టుకుని రిక్షాలో పూర్తోపెట్టేడు.

హాస్పిటల్ వరండాలో స్ట్రెచ్చర్ మీద అమ్మను పడుకోపెట్టేరు. అమ్మ కట్టుపంచె కట్టుకుకుంది. అంతా రక్తంలో నిండిపోయింది. మొఖం మీద గుడ్డ కట్టినారు. పిన్నీ వాళ్ళూ చుట్టూ కూర్చున్నారు. నన్ను చూసి పిన్ని బావురుమంది. నాకు దుఃఖం అదేలేదు. అమ్మా! అని ఏడిచాను.

"పది నిముసాలు ముందొచ్చేపుకాదు నాయనా ఆఖరు కరకూ నిన్ను తలచుకుంటూనే పోయింది" అన్నాడు అవధానిగారు.

"వెధవ కొంప అంగడేముందుకోనాలని ఎప్పటికీ కుండో అప్పుడే వెళ్ళిపోతుంది. అదే కొంప ముంచింది నా అక్కయ్య వెళ్ళకుండా పోయింది" అని పిన్ని మరీ ఏడ్చింది.

"గాలీ లేదు. ధూళీ లేదు. కొప్పు కూలి తగులుతుంది మట్ట మధ్యాహ్నం అదేం చిత్రమో గానీ" అన్నారు శంకరం నాన్నగారు అందరం అనుకుంటే మీదే తిరిగి ఊసు చేసుకున్నాం.

స్నానాలు చేసి తిరిగొస్తున్నా నాన్నగారూ ఇంటిముందు తడిబట్టల్తో నడుస్తున్నాం.

"ముసలమ్మ పోయిందంటే! ఎంత ఘోరం అయింది" అన్నాడు. నాన్నగారు అప్పుడే వచ్చినట్టు.

సూర్యుడు పాతాళానికి కుంగిపోతున్నాడు. ఆ కాశపు వొడిలో చిమ్మచీకటి గింజలు నక్షత్రాలయి మెరుస్తున్నాయి.

అమ్మ కట్టెల్తో హరించిపోయింది. బాధీ యిస్తుంది. నన్ను యిస్తిరీ బట్టలు వేసుకోమంటుంది! అమ్మ! ఉదయమే లెమ్మంటుంది! అమ్మేదీ!

ఇంటిలోకి వెళ్ళి చూసాను. చనిపోయిన స్నేహితునిలా గోడ పడిపోయింది. పడిపోయినగోడ కాళీలలో నుండి అప్పట్టంగా అమ్మ అలా నిర్గమించినట్లయింది.

ఎ. వి. యం. వారి సంస్థలో యస్. టి. రామారావు, అంజలీదేవి.

ఆంధ్రదర్శిని

సంపాదకవర్గం:
యస్. వి నరసయ్య,
కె. యస్. రెడ్డి,
జి. రాధాకృష్ణమూర్తి,
ఎ. కె. ఆర్. బి. కోటేశ్వరరావు

ప్రచురణ:
విశాలాంధ్ర ప్రచురణాలయం
విజయవాడ.

వెల: ఏడు రూపాయలు

భారతదేశంలో భాష, జన సంఖ్య రీత్యా ఆంధ్రులది ద్వితీయ స్థానం. సుమారు మూడుకోట్ల 50 లక్షల జనాభాతో 125 వేల చదరపు మైళ్ళ వైశాల్యంగల సువిశాలమైన రాష్ట్రం మనది. ఆంధ్ర జాతికి మహోజ్వలమైన ప్రాచీనచరిత్ర, ఉన్నతమైన సంస్కృతి, ఉత్తమ శ్రేణికి చెందిన సాహిత్యం ఉంది. ఖనిజాలు, అడవులు మొదలు నాగల ప్రభృతి సంపదకు కొదవలేదు. తెలుగు దేశాన్ని బంగరుభూమిగా రూపొందించగల గోదావరి, కృష్ణ లాంటి జీవనదులున్నాయి. భారతావనిలో ఏ ఒక్క రాష్ట్రానికి లేని సుమారు 600 మైళ్ళ నిడుపగల చక్కని సముద్రతీరం మన కుంది.

అయితే, ఇతరులకూ మన ఆంధ్రదేశానికి సంబంధించిన సమగ్రమైనసమాచారాన్ని క్లుప్తంలోనైనా ఒకచోట చేర్చి తెలుగు ప్రజల కందించిన గ్రంథం లేదు మనజాతి మహోన్నతమైనచరిత్రను మనకు గల అపారసంపదలను, పరాయి పరిపాలన ఫలితంగా ముక్కచెక్కలైన మన జాతియొక్క నేట